క్లుప్తంగా

విగ్రహ నిర్మాణానికి రూ.50వేలు అందజేత

ఐ.పోలవరం: ఎదుర్లంక వారధి వద్ద నూతనంగా నిర్మిస్తున్న పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణానికి మండలంలో కేశనకుర్రు గ్రామానికి చెందిన సత్యనారాయణ ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ, కేశనకుర్రు అగ్నికుల క్షత్రియ సంఘ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్‌కు రూ.50వేలు అందజేశారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

అమలాపురం టౌన్: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక గడియారం స్తంభం సెంటరులో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా శాఖ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవంతోపాటు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను కూడా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవ కేక్‌ను నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ కన్వీనర్ ఆకుమర్తి మోహన్ కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. ఎమ్మార్పీఎస్ పతాకాన్ని ఆవిష్కరించి నినాదాలు చేశారు. జిల్లా అధ్యక్షుడు సవరపు భైరవమూర్తి, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ సత్తిబాబు, ఆకుమర్తి భాస్కరరావు, చేట్ల రామారావు, లంక రామకృష్ణ, నేదునూరి నాని పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం మండలంలోని నంగవరం గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకుడు సత్తాల దుర్గారావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ పతాకాన్ని నాయకులు ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు తొత్తరమూడి నరసింహారావు, చేట్ల విద్యాసాగర్, పలివెల రాంబాబు, వంగలపూడి నరసింహమూర్తి, లంక సత్యనారాయణ, వంగలపూడి సత్యనారాయణ, సవరపు వెంకటేశ్వరరావు, దిగుమర్తి ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా 'గుమ్మడి' జయంతి

అమలాపురం టౌన్: దివంగత సినీనటుడు గుమ్మడి వెంకటేశ్వరరావు జయంతిని జిల్లా చేతి వృత్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంఘ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దేవాదుల సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత గుమ్మడి చిత్ర పటానికి సంఘ ప్రతినిధులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. విలక్షణమైన తన నటనతో గుమ్మడి తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని జిల్లా అధ్యక్షుడు సూర్యనారాయణమూర్తి అన్నారు. సంఘ ప్రధాన కార్యదర్శి గున్నేపల్లి భీమశంకరం, జిల్లా కన్వీనర్ శంకరపు సత్య ప్రసాద్ శేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా కళా వెంకట్రావు జయంతి

అమలాపురం టౌన్: కోనసీమ అభివృద్ధి ప్రదాత, మాజీ రెవెన్యూ మంత్రి కళా వెంకట్రావు జయంతి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. స్థానిక కూచిమంచి అగ్రహారంలోని కళా వెంకట్రావు వ్యవసాయ సహకార సంఘం భవనం వద్ద గల వెంకట్రావు విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. 1953–60 సంవత్సరాల్లో రాష్ట్ర మంత్రిగా ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి ఈ సీమ తొలి ప్రగతి ప్రదాతగా నిలిచారని పార్టీ నాయకులు కొనియాడారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు వంటెద్దు బాబి, నియోజక వర్గ పార్టీ ఇన్‌చార్జి అయితాబత్తుల సుభాషిణి, ఏఐసీసీ మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, పీసీసీ డెలిగేట్ ముషిణి రామకృష్ణారావు పాల్గొన్నారు.

శిఖామణికి మల్లవరపు జాన్ పురస్కారం

యానాం: ప్రముఖ కవి డాక్టర్ శిఖామణికి ఒంగోలుకు చెందిన మధురకవి మల్లవరపు జాన్ సాహితీపురస్కారం–2021ని ప్రదానం చేయనున్నారు. ఈనెల 8న హైద్రాబాద్ రవీంద్రభారతిలో పురస్కారాన్ని అందజేయనున్నట్లు మధుర సాహిత్య భారతి నిర్వాహకులు డాక్టర్ నూకతోటి రవికుమార్, మల్లవరపు ప్రభాకర్‌ల నుంచి సమాచారం అందినట్లు తెలిపారు.

విద్యావ్యవస్థకు ప్రాధాన్యం

ఉప్పలగుప్తం: విద్యావ్యవస్థకు అధిక ప్రాధాన్యం ఇస్తూ పాలన సాగిస్తున్నది ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమేనని జెడ్పీటీసీ సభ్యుడు గెద్దం సంపదరావు అన్నారు. భీమనపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి అమ్మ ఒడి పథకం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఎంఈవో కె.కిరణ్‌బాబు మాట్లాడుతూ మండలంలో రూ.5,197 మంది తల్లుల ఖాతాల్లో రూ.7,79,55,000 తల్లుల ఖాతాల్లో జమ అవుతుందని తెలిపారు. పీఎంసీ చైర్మన్ సబ్బతి జ్యోతి, సొసైటీ అధ్యక్షుడు శిరంగు సత్తిరాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ధర్నా

అమలాపురం టౌన్: సోనియాగాంధీ కుటుంబంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందన్న ఆరోపణలతో అమలాపురంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ధర్నా చేశారు. స్థానిక గడియారం స్తంభం సెంటరులో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సుభాషిణి, పట్టణ పార్టీ అధ్యక్షుడు వంటెద్దు బాబి పాల్గొన్నారు.

అప్పుడు అధ్వానం.. ఇప్పుడు అద్భుతం



గత ప్రభుత్వ హయాంలో అధ్వానంగా ఉన్న పోలేకుర్రు ప్రాథమిక పాఠశాల



నాడు–నేడు ద్వారా సర్వాంగ సుందరంగా మారిన పోలేకుర్రు ప్రాథమిక పాఠశాల

- వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో విద్యావ్యవస్థలో సమూల మార్పులు
- నాడు–నేడుతో మారిన పాఠశాలల రూపురేఖలు
- అత్యాధునిక బోధనకు కసరత్తులు–కార్పొరేట్‌కు దీటుగా సౌకర్యాలు
- ఆనందం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

తాళ్లరేవు: విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వం విద్యావ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చింది. ఒకప్పుడు కనీస సౌకర్యాలు కూడా లేకుండా అధ్వానంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను, నాడు–నేడు పథకం ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేసింది. ప్రతీ తరగతి గదిలో అత్యాధునిక ఫర్నీచర్, బ్లాక్ బోర్డులతోపాటు సురక్షిత తాగునీటి సౌకర్యం, ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణం, విద్యార్థులకు అవగాహన కోసం అనేక పెయింటింగ్‌లతో పాఠశాలలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. సర్కారీ బడికి వెళ్లాలంటే చిన్నచూపు చూసే రోజుల నుంచి, ఆధునిక బోధన, క్రమశిక్షణతో కూడిన విద్యకోసం ప్రభుత్వ బడికే వెళ్లాలనే విధంగా పాఠశాలలను తయారు చేశారు. తాళ్లరేవు మండలంలో 79 ప్రభుత్వ పాఠశాలల్లో 8,165 మంది విద్యార్థులు చదువుతున్నారు.

ప్రభుత్వ బడుల్లో డిజిటల్ విద్యాబోధన

రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యతనిచ్చి కోట్లాది రూపాయలు వెచ్చించి విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చారు. పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించడంతోపాటు మెరుగైన విద్యను అందించేందుకు అనేక చర్యలు చేపట్టారు. ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌ల ద్వారా మెరుగైన కంటెంట్‌తోపాటు ఖరీదైన ట్యాబ్‌లను విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్నారు. దీనిలో భాగంగా గత విద్యాసంవత్సరంలో తాళ్లరేవు మండలంలో 947 మంది విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేశారు. ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఒకడుగు ముందుకు వేసి పట్టణాలు, నగరాలకే పరిమితమైన డిజిటల్ బోధనను మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా గ్రామీణ ప్రాంతాలలో సైతం అందించేందుకు కసరత్తులు చేపట్టారు. ఒకటో తరగతి నుంచి స్మార్ట్ క్లాస్‌రూములను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఈ మేరకు ఇప్పటికే ఇంటరాక్టివ్ ఫ్లాట్‌ఫాం ప్యానెల్స్(ఐఎఫ్‌పీ) పాఠశాలకు చేరుకున్నాయి. తాళ్లరేవు మండలంలో 91 తరగతి గదులలో డిజిటల్ విద్యాబోధన చేసేందుకు ఈ ఏడాది నుంచే అందుబాటులోకి తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యార్థుల సామర్థ్యం పెంపే లక్ష్యంగా డిజిటల్ విద్యను అందిస్తుండడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రూపాయి ఖర్చు లేకుండా మెరుగైన విద్య



ఇతని పేరు కురుపూడి మల్లేష్. మండల కేంద్రమైన తాళ్లరేవు మాధవరాయునిపేట గ్రామం. ఎలక్ట్రీషియన్‌గా పనిచేసి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇతనికి ఇద్దరు కుమార్తెలు. కష్టపడి సంపాదించి తన పిల్లలిద్దరినీ వేలాది రూపాయలు ఖర్చుపెట్టి ప్రైవేటు పాఠశాలలో చదివించేవాడు. అయితే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అధ్వానంగా ఉన్న పాఠశాలల రూపురేఖలను మార్చి అత్యాధునిక సౌకర్యాలు కల్పించడంతోపాటు పుస్తకాల దగ్గర నుంచి యూనిఫాం, షూల వరకు అన్నీ ప్రభుత్వమే ఉచితంగా ఇస్తుండడంతో తన పిల్లలిద్దరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తున్నాడు. తన పిల్లల చదువు కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు కావడంలేదని ఆనందంగా చెబుతున్నాడు. – కురుపూడి మల్లేష్

చాలా బాగా చెబుతున్నారు



ఉపాధ్యాయులు చాలా బాగా చదువు చెబుతున్నారు. సమయం ప్రకారం మాకు విద్యనందించడంతోపాటు మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం అందిస్తున్నారు. వివిధ రకాల ఆటలు ఆడిస్తూ క్రీడాపోటీలకు పంపుతున్నారు. విశాలమైన తరగతి గదులు, ఆధునిక ఫర్నీచర్‌తో మా పాఠశాల ప్రైవేటు పాఠశాలల కన్నా చాలా బావుంది.

– కమలా హర్షిత – ఏడవ తరగతి విద్యార్థిని, నీలపల్లి హైస్కూల్

ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు దీటుగా..



ఈమె పేరు పాలెపు దుర్గాలక్ష్మి. నీలపల్లి గ్రామం. ఈమెకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఈమె భర్త వడ్రంగి పనిచేస్తూ ఉంటారు. పిల్లలిద్దరూ స్థానిక నీలపల్లి హైస్కూల్‌లో చదువుతున్నారు. ఒకప్పుడు సరైన సౌకర్యాలు లేక, కనీసం విద్యార్థినులకు మరుగుదొడ్లు కూడా లేకపోవడంతో పాఠశాలకు పంపాలా వద్దా అని ఆలోచించేవారమని అయితే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తరువాత ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించడంతో ధైర్యంగా ఆడపిల్లను స్కూలుకు పంపుతున్నట్లు తెలిపింది. అదేవిధంగా గతంలో మాదిరి కాకుండా ఇంగ్లిషు మీడియం కూడా ఉండడంతో ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు దీటుగా తమ పిల్లలు చదువుతున్నారని చెబుతోంది.

– పాలెపు దుర్గాలక్ష్మి

విజయదుర్గ అమ్మవారికి ఆషాఢ సారె

ఐ.పోలవరం: మండలంలోని ఐ.పోలవరం పంచాయితీ పరిధి పెదమడిలో వేంచేసి ఉన్న సుధామయి విజయదుర్గ అమ్మవారికి గ్రామస్తులు ఆషాఢ సారెను శుక్రవారం అందజేశారు. గ్రామ సర్పంచ్ దంతులూరి రాఘవరాజు, సుధావల్లి దంపతులు, దంతులూరి వర్మ రాజు, పార్వతి దంపతులు విజయదుర్గ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారిని పుట్టింటి ఆడపడుచుగా భావించి ఆషాఢం సారె తీసుకొచ్చారు. వివిధ రకాల కూరగాయలు, పండ్లతో శాకంబరి దేవిగా అలంకరించి కుంకుమార్చన చేసి సారె అందజేశారు. సమరసతసేవా ఫౌండేషన్ సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ బొంతు కనకారావు, పాటి కాశి విశ్వేశ్వరరావు, దాట్ల దుర్గాదేవి, పాకలపాటి విజయ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను సత్వరమే పూర్తిచేయాలి

తాళ్లరేవు: మండలంలో నిర్మాణం చేపట్టిన సచివాలయాలు, తదితర భవన నిర్మాణాలను సత్వరమే పూర్తిచేయాలని డివిజనల్ పంచాయతీ అధికారి నారాయణమూర్తి ఆదేశించారు. శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశపు హాలులో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు, కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. పాత బిల్లులు తక్షణమే మంజూరు చేయాలని, పెరిగిన రేట్లకు అనుగుణంగా నిధులు మంజూరు చేయాలని కాంట్రాక్టర్లు కోరారు.

10న జాబ్‌మేళా

యానాం: డైరెక్టరేట్ ఆఫ్ ట్రైనింగ్ పుదుచ్చేరి ఆధ్వర్యంలో ఈ నెల 10న స్థానిక నేతాజీ సుభాష్‌చంద్రబోస్ ప్రభుత్వ ఐటీఐలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సీహెచ్ కృష్ణసుధాకర్ శుక్రవారం తెలిపారు. ఆరోజు ఉదయం 10 గంటల నుంచి నిర్వహించే జాబ్‌మేళాలో ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్ మెకానిక్, మెకానికల్ ఐటీఐ ట్రేడులవారితో పాటు, డిప్లమా బీటెక్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్, మెకానికల్ బ్రాంచ్‌లో ఉత్తీర్ణులైన ఫైనలియర్ విద్యార్థులకు ప్రీమియర్ సోలార్ ఎనర్జీ, హైద్రాబాద్, అవిశేఖరస్ ప్రైవేట్ లిమిటెడ్, హైద్రాబాద్ కంపెనీలలో పని చేయడానికి నియామకాలు జరుగుతాయన్నారు.

సురక్ష సర్టిఫికెట్లతో సంక్షేమ పథకాలు



సురక్ష కార్యక్రమంలో సర్టిఫికెట్‌లను అందజేస్తున్న ఎమ్మెల్సీ ఇజ్రాయిల్

అల్లవరం: అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి నూరు శాతం సంక్షేమ పథకాలు వర్తింపచేయడమే లక్ష్యంగా జగనన్న సురక్ష సర్టిఫికెట్‌లను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ అన్నారు. ఎంట్రుకోనలో సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాసరావు, కోడూరుపాడులో సర్పంచ్ నడింపల్లి సుబ్రహ్మణ్యం రాజు అధ్యక్షతన శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ హాజరై ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వర్తింపచేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలకు భారం కాకుండా ప్రభుత్వమే బాధ్యత తీసుకుని 11 రకాల సర్టిఫికెట్‌లను ఉచితంగా అందిస్తోందన్నారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్‌లను ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ అందించారు. ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి, గృహ సారథుల మండల కన్వీనర్ తిక్కా ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు గుబ్బల రంగనాథ స్వామి, కంచే చిన సత్యనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పరమట శ్రీను పాల్గొన్నారు.

విద్యకు పెద్ద పీట

నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలు ఉన్నత విద్యను పొందాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు పెద్ద పీట వేస్తున్నారని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. అల్లవరం హైస్కూల్ ప్లస్ ఎంఈఓ కిరణ్‌బాబు అధ్యక్షతన అమ్మ ఒడి పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ హాజరై వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. మండలంలో 5,475 మంది విద్యార్థులకు అమ్మ ఒడి పథకంలో రూ.7,11,36,000 వారి తల్లుల ఖాతాలకు ప్రభుత్వం జమ చేసిందన్నారు. అనంతరం అమ్మ ఒడి చెక్కును తల్లులకు అందజేశారు. ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జెడ్పీటీసీ కొనుకు గౌతమి, సర్పంచ్ బొమ్ము బాలవేణి, ఎంఈఓ–2 ఏడుకొండలు, హెచ్ఎం వెంకటేశ్వరరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ గెద్దాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదిక 'జగనన్న సురక్ష'

ముమ్మిడివరం: ప్రజా సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష కార్యక్రమం వేదిక లాంటిదని నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్ అన్నారు. రాజుపాలెం వార్డు సచివాలయం వద్ద శుక్రవారం కమిషనర్ జి.లోవరాజు అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన అర్జీదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. వైస్ చైర్మన్ వేటుకూరి బోసురాజు పాల్గొన్నారు.

786 మందికి ధ్రువపత్రాల అందజేత

తాళ్లరేవు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా శుక్రవారం 786 మందికి ఎంపీపీ రాయుడు సునీత ధ్రువపత్రాలను అందజేశారు. నీలపల్లి పంచాయతీలో సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో సర్పంచ్ చిట్టూరి నాగమణి అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎంపీపీ సునీత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రత్యేకాధికారి లక్ష్మీ నరసయ్య, ఎంపీడీఓ ఎం.అనుపమ, ఎంపీటీసీ సభ్యుడు దంగేటి సూరిబాబు, మండల సచివాలయాల కన్వీనర్ దున్నా శ్రీకాంత్ పాల్గొన్నారు.

చిందాడగరువులో..

అమలాపురం రూరల్: చిందాడగరువు సచివాలయం వద్ద సర్పంచ్ పొనకల గణేష్ అధ్యక్షతన జగనన్న సురక్ష నిర్వహించారు. ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు మోటూరి, కనకదుర్గ, చొల్లంగి సుబ్బరామ్, సొసైటీ అధ్యక్షుడు జవ్వాది బుజ్జి ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు.

సీసీ రోడ్లతో అనూహ్య ప్రగతి

- మంత్రి విశ్వరూప్



సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు తదితరులు

అమలాపురం టౌన్: పట్టణంలో గ్రావెల్ రోడ్లన్నవి లేకుండా బీటీ, సీసీ రోడ్లను ప్రజలు అడిగిందే తడవుగా నిర్మిస్తున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. పట్టణంలో సీసీ రోడ్లతో అనూహ్య అభివృద్ధి సాకారమవుతోందని చెప్పారు. స్థానిక 13వ వార్డులో 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.32 లక్షలతో నిర్మించిన రెండు సీసీ రోడ్లను మంత్రి విశ్వరూప్ ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావుతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు మాట్లాడుతూ పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రి విశ్వరూప్ పెద్ద పీట వేస్తున్నారని చెప్పారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, కమిషనర్ ఒమ్మి అయ్యప్పనాయుడు, వైస్ చైర్మన్లు తిక్కిరెడ్డి వెంకటేష్, రుద్రరాజు నానిరాజు, 13వ వార్డు కౌన్సిలర్, పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు సంసాని బులినాని, రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మట్టపర్తి నాగేంద్ర, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కొల్లాటి దుర్గాబాయి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అమలాపురం ఆర్టీసీ డిపో ఆధునీకరణకు చర్యలు

అమలాపురం రూరల్: రాజమహేంద్రవరం, కాకినాడ డిపోల తరహాలో అమలాపురం ఆర్టీసీ డిపోను నూతన హంగులతో తీర్చిదిద్దేందుకు అంచనాలు రూపొందిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తెలిపారు. విజయవాడ నుంచి వచ్చిన ఆర్టీసీ ఇంజినీరింగ్ బృందంతో కలిసి మంత్రి విశ్వరూప్ శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపోను పరిశీలించారు. ఆర్టీసీ చీఫ్ ఇంజినీర్ ఎస్.వై. శ్రీనివాస్, ఈఈ రాజశేఖర్, డీఈఈ అరుణకుమార్, జిల్లా ప్రజా రవాణా అధికారి ఆర్ వీఎస్ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు పాల్గొన్నారు. డిపో పరిస్థితి, రిజర్వేషన్ కౌంటర్లు, డిపో ప్రాంగణాన్ని వారు పరిశీలించారు. మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ అమలాపురం ఆర్టీసీ డిపోను నిర్మించి సుమారు 40 సంవత్సరాలు పైబడిందన్నారు. అన్ని హంగులతో ఆధునికరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆర్టీసీ ఎండీని కలుసుకుని అభివృద్ధిపై చర్చిస్తానన్నారు. డిపో మేనేజర్ చల్లా సత్యనారాయణమూర్తి, మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, పట్టణ, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు సంసాని బులినాని, వక్ఫ్ బోర్డ్ జిల్లా చైర్మన్ ఎస్ కె ఖాదర్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ నానిరాజు పాల్గొన్నారు.

అర్హత ఉన్న అందరికీ సంక్షేమం



దొంతికుర్రులో ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే పొన్నాడ

కాట్రేనికోన: అర్హత ఉన్నవారికి సంక్షేమ ఫలాలు అందాలనే ధ్యేయంతో ప్రభుత్వం జగనన్న సురక్ష చేపట్టిందని ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ అన్నారు. మండలంలో దొంతికుర్రు పంచాయతీలో సర్పంచి గెద్దాడి ఈశ్వరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే పొన్నాడ మాట్లాడుతూ సాంకేతిక లోపంతో సంక్షేమం అందనివారు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీనియర్ సిటిజన్స్‌కు జగనన్న ఐడెంటీకార్డులను అందజేస్తున్నారన్నారు. దొంతికుర్రు సచివాలయంలో 410 మందికి ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఎంపీపీ పాలెపు లక్ష్మీ ధర్మారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ కాశి హనుమంతరావు, ఏడిది సుబ్బు, నల్లా నరసింహమూర్తి, కొప్పిశెట్టి శ్రీను, తహసీల్దారు సత్యానారాయణ, ఈఓపీఆర్డీ కామేశ్వరరావు పాల్గొన్నారు. కాట్రేనికోన గ్రామ సచివాలయం–3లో సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. 510 మందికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. వైస్ ఎంపీపీ సానబోయిన నాగేశ్వరరావు, వాసంశెట్టి శ్రీనివాసరావు, కొప్పాడి బాలకృష్ణ ఉన్నారు.

సంజీవనిగా 108

ఉప్పలగుప్తం: బాధితుల పాలిట సంజీవనిగా 108 అంబులెన్స్‌లు పనిచేస్తున్నాయని మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. ఉప్పలగుప్తం పీహెచ్‌సీ పరిధిలో 108 నూతన అంబులెన్స్ వాహనాన్ని మంత్రి ప్రారంభించారు. ఎంపీపీ దంగేటి వీరఅచ్యుత జానకీ, జెడ్పీటీసీ సభ్యుడు జి.సంపదరావు, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు చిన్నవరాజు పాల్గొన్నారు.

ఘనంగా చండీహోమం

అమలాపురం రూరల్: గున్నేపల్లి అగ్రహారంలో వేంచేసియున్న ములగాలమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద శుక్రవారం ఘనంగా చండీహోమం నిర్వహించారు. పెద్దింటి సూర్యనారాయణాచార్యులు దంపతులచే ఈ హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. సర్పంచ్ పెద్దిరెడ్డి రాము, పెద్దిరెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

చేతులెత్తేసిన మధ్యాహ్న భోజనం నిర్వాహకులు

అల్లవరం: కొమరగిరిపట్నం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు భోజనాన్ని అందిస్తున్న శ్రమశక్తి గ్రూపు సభ్యులు ఒక్కసారిగా మేము నిర్వహించలేమంటూ శుక్రవారం చేతులెత్తేశారు. గత నెల 27న పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశంలో తల్లిదండ్రులు భోజనం రుచిగా ఉండడం లేదని చెప్పారు. నిర్వాహకుల్ని పిలిచి రుచిగా, పూర్తి స్థాయిలో వడ్డించాలని సూచించారు. దీంతో గురువారం మేము మధ్యాహ్న భోజనాన్ని నిర్వహించలేమని పాఠశాల హెచ్ఎం ఎంఎస్ఎన్ మూర్తి దృష్టికి తీసుకొచ్చి వంట సామగ్రిని వారితో తీసుకుని వెళ్లిపోయారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ పినమాల కనకదుర్గ భవాని, వైస్ చైర్మన్ కడలి కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక ఏర్పాట్లు చేసి 330 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించారు. ఈ ఘటనపై ఎంఈఓలు కిరణ్ బాబు, ఏడుకొండలు పాఠశాలని శుక్రవారం పరిశీలించి, ఏజెన్సీని ఎందుకు రద్దు చేసుకున్నారో శ్రమశక్తి గ్రూపు నుంచి వివరణ తీసుకోవాలని, కొత్త ఏజెన్సీని ఏర్పాటుచేసే దిశగా చర్యలు తీసుకోవాలని హెచ్ఎం మూర్తికి సూచించారు.

జగనన్న పాలనలో సంక్షేమ పథకాలు

అమలాపురం రూరల్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్ అన్నారు. వన్నెచింతలపూడిలో శుక్రవారం జరిగిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం డాక్టర్ శ్రీకాంత్ నిర్వహించారు. ఇంటి రుణాలు, ఇళ్ల స్థలాలు తదితర పథకాల కోసం శ్రీకాంత్‌కు విన్నవించుకున్నారు. జెడ్పీటీసీ సభ్యుడు పందిరి శ్రీహరిరామ్‌గోపాల్, గోదావరి సెంట్రల్ డెల్టా బోర్డ్ చైర్మన్ కుడిపూడి వెంకటేశ్వరబాబు ఎంపీటీసీ సభ్యులు పరమట నాగమణి, రేవు శ్రీనుబాబు, మండల కో ఆప్షన్ సభ్యులు మొసలి స్పర్జన్ రాజు, మాజీ సర్పంచ్ మోహన్ కుమార్ పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

యానాం: బ్యాంకుల ద్వారా అందుతున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఏఓ మునిస్వామి పేర్కొన్నారు. శుక్రవారం ఇండియన్ బ్యాంకు ఆధ్వర్యంలో క్రెడిట్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్‌లో భాగంగా స్థానిక గాజుల వీధిలోని పార్వతీశ్వరమ్మ మినీగార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన రుణవితరణ కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. ప్రధాన కార్యక్రమాన్ని పుదుచ్చేరి నుంచి కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్, సీఎం రంగసామి, ఎల్జీ తమిళిసై సౌందరాజన్ తదితరులు వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. అనంతరం యానాంలోని 11 బ్యాంకుల ఖాతాదారులు 54 మందికి రూ.7.52 కోట్ల రుణాల చెక్కులను అందజేశారు.

ప్రతిభ చూపిన శ్రీమంత్‌కు చాంబర్ సత్కారం

అమలాపురం టౌన్: జేఈఈ మెయిన్స్, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ఎంసెట్‌ల్లో అత్యుత్తమ ర్యాంక్‌లు సాధించిన అమలాపురానికి చెందిన కాళ్లకూరి సాయినాథ్ శ్రీమంత్‌ను స్థానిక చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు శుక్రవారం సత్కరించారు. స్థానిక దుడ్డివారి అగ్రహారంలోని బంగారు, వెండి వర్తకుల సంఘ భవనంలో ఈ కార్యక్రమం జరిగింది. శ్రీమంత్ జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్ పరీక్షల్లో జాతీయ స్థాయిలో 10, 382వ ర్యాంక్‌లు, ఏపీ, తెలంగాణ ఎంసెట్‌ల్లో 54వ ర్యాంక్‌లు సాధించడం పట్ల చాంబర్ ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

నేడు డాక్టర్ వైఎస్సార్ జయంతి వేడుకలు

అమలాపురం టౌన్: మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను అమలాపురం హైస్కూలు సెంటరులో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహిస్తున్నట్లు పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు సంసాని బులినాని తెలిపారు.

అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు

అల్లవరం: ఓఎన్జీసీ అధికారులు శ్రీనివాసరావు, జగన్నాథరావు, పంచాయతీరాజ్ డీఈ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలో పర్యటించి పల్లిపాలెం వద్ద కాలువపై కల్వర్ట్ నిర్మాణం, శ్మశాన వాటికల అభివృద్ధి, డ్రెయిన్ల నిర్మాణం, పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు నిర్మాణం చేయాలని గుర్తించారు. వీటికి ప్రతిపాదనలు రెడీ చేసి కలెక్టర్, ఓఎన్జీసీ ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామని అధికారులు తెలిపారు.

3,198 మంది పోటీ

యానాం: పుదుచ్చేరి, యానాం, మాహే, కారైకల్‌కు చెందిన విద్యార్థులు 5,715 మంది నీట్‌పరీక్షను రాశారని, పుదుచ్చేరికి చెందిన అశోక్‌కుమార్ 720 మార్కులకు గాను 700 మార్కులు సాధించి ఆల్‌ఇండియా స్థాయిలో 287 ర్యాంకు సాధించగా రాష్ట్ర స్థాయిలో ప్రథమర్యాంకు వచ్చిందని ఆరోగ్యశాఖాధికారులు తెలిపారు. మొత్తం 3,198 మంది అర్హత సాధించారన్నారు.

భక్తి కథల పోటీలు

అమలాపురం టౌన్: టీటీడీ, హిందూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో 'కథ చెబుతావా... ఊ కొడతాం' కార్యక్రమం యర్రమిల్లి వారివీధిలోని హనుమాన్ మందిర్ వద్ద ఆకొండి గోపాలకృష్ణమూర్తి ప్రాంగణంలో జరిగింది.



